

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శుక్రవారం 24-01-2025 | సంపుటి - 21 | సంచిక -276 | రూ : 4 | పేజీలు: 8




## లబ్ధిదారుల ఎంపికకు మరింత సమయం..!

- 26న లాంఛనంగానే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభం
- గ్రామసభల్లో భారీగా దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలోనే..

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను ప్రకటించడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో అర్హుల జాబితాను మాత్రమే ప్రకటిస్తున్నారు. లబ్ధిదారుల జాబితాను ప్రకటించడం లేదు. ఈ నెల 26న ప్రభుత్వం పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిన తర్వాత కొంత సమయం తీసుకొని పూర్తి స్థాయి లబ్ధిదారుల జాబితా (నియోజకవర్గానికి 3,500 ఇళ్లు)ను ప్రకటించాలని సర్కారు భావిస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్దఎత్తున దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు సుమారు 8 లక్షల అర్జీలు వచ్చాయి. వీటిని పరిశీలించిన తర్వాతే పూర్తిస్థాయి జాబితాపై దృష్టి సారించాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ప్రజాపాలన'లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రేటర్ హైదరాబాద్ మినహా మిగతా అన్ని జిల్లాల్లో 100 శాతం యాప్ సర్వే పూర్తయింది. అయితే, తాము దరఖాస్తులిచ్చినా.. సర్వేయర్లు ఎవరూ రావడం లేదని పలు చోట్ల ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో గ్రామసభల్లో మళ్లీ దరఖాస్తులు తీసుకుంటున్నారు.

తరువాయి 2లో

## వెల్లువెత్తిన పెట్టుబడులు

- రూ. 91,500 కోట్ల ఒప్పందాలు
- అమెజాన్ రూ.60 వేల కోట్లు..
- టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ రూ.15 వేల కోట్లు..
- అక్షత్ గ్రీన్‌టెక్ రూ.7 వేల కోట్లు..
- ఉర్సా క్లస్టర్స్ రూ.5 వేల కోట్లు..
- బ్లాక్ స్టోన్ రూ.4,500 కోట్లు..
- ఇన్ఫోసిస్, విప్రోల భారీ విస్తరణ
- దావోస్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి బృందంతో పలు సంస్థల ఎంఓయూలు
- వీటి ద్వారా 25,800 మందికిపైగా ఉద్యోగాలు పొందే వీలు

హైదరాబాద్: దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక 55వ వార్షిక సదస్సులో నాలుగో రోజు రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తాయి. ఇప్పటికే ఈ విషయంలో సరికొత్త రికార్డు నెలకొల్పిన తెలంగాణ.. మరో భారీ మొత్తాన్ని సాధించింది. గురువారం ఒక్కరోజే అమెజాన్ (రూ.60 వేల కోట్లు), టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ (రూ.15 వేల కోట్లు), అక్షత్ గ్రీన్‌టెక్ (రూ.7 వేల కోట్లు), ఉర్సా క్లస్టర్స్ (రూ.5 వేల కోట్లు), బ్లాక్ స్టోన్ (రూ.4,500

తరువాయి 2లో



## కాగ్నిజెంట్ త్వరలో శుభవార్త




- ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనపై సంస్థ సానుకూల స్పందన
- రాష్ట్రంలో టైర్ల తయారీ యూనిట్ పెట్టండి
- అపోలో ప్రతినిధుల్ని కోరిన మంత్రి లోకేశ్
- దావోస్‌లో పలువురు పారిశ్రామికవేత్తలతో భేటీ

2లో

## గూగుల్‌లో ఉషా ను తెగ వెతికిన అమెరికన్లు

వాషింగ్టన్: అమెరికాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వేళ తన ఆహార్యంతో అందరి దృష్టినీ ఆకర్షించారు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సతీమణి, తెలుగింటి ఆడపడుచు.. ఉషా వాన్స్. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు అమెరికన్లు పెద్ద ఎత్తున ఆసక్తి చూపిస్తున్నారు. ఆమె మతం, పౌరసత్వం వంటి వ్యక్తిగత సమాచారం కోసం గూగుల్‌లో తెగ వెతికారు.



## నిర్బంధానికి చట్టబద్ధత!

- దొంగతనాలు, హింసకు పాల్పడే అక్రమ వలసదారులపై బిల్లుకు సభ ఆమోదం
- ట్రంప్ సంతకం చేయనున్న తొలి బిల్లు



వాషింగ్టన్: దేశంలోకి అక్రమంగా ప్రవేశించడంతోపాటు దొంగతనాలకు, హింసకు పాల్పడే వారిని నిర్బంధించే బిల్లుకు బుధవారం అమెరికా ప్రతినిధుల సభ ఆమోదం తెలిపింది. మంగళవారమే దీనికి సెనెట్‌లో ఆమోదం లభించింది. దీంతో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సంతకం చేయనున్న తొలి బిల్లు ఇదే కానుంది. ఆయన సంతకం చేశాక అది చట్టరూపం దాల్చనుంది. లాకెన్ రిలే చట్టం పేరుతో ఇది అమల్లోకి రానుంది. గత ఏడాది వెనెజువెలా నుంచి దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన వ్యక్తి.. జార్జియాలో నర్సింగ్ విద్యార్థిని హత్య చేశాడు. దీంతో రాజకీయ దుమారం రేగింది. ఈ నేపథ్యంలో ఈ బిల్లును తీసుకొచ్చారు. ప్రతినిధుల సభలో బిల్లుకు అనుకూలంగా 263 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 156 ఓట్లు పడ్డాయి. 46 మంది డెమోక్రాట్లు బిల్లుకు మద్దతు తెలిపారు.

తరువాయి 2లో



ఐటీక్'.. ఐకానిక్ భవనం..

## విశాఖలో సిద్ధంగా 11 అంతస్తులు

విశాఖపట్నం: కూటమి అధికారం చేపట్టాక విశాఖలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఐటీ కంపెనీలు ముందుకొస్తున్నాయి. ఇక్కడ గూగుల్, ఇతర ప్రసిద్ధ సంస్థలు... వాటి కేంద్రాల నిర్వహణకు ఆసక్తి చూపుతున్నాయి. సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేశ్.. దావోస్ పర్యటనలో డేటా సెంటర్, గ్లోబల్ బిజినెస్ సెంటర్, ఏఐ అభివృద్ధి కేంద్రం, చిప్ తయారీ కేంద్రం, గ్లోబల్ కేపబులిటీ సెంటర్ (జీసీసీ) వంటివి ఏర్పాటుచేయాలని సంబంధిత సంస్థలతో చర్చలు జరిపారు. ఈ నేపథ్యంలో తగిన మౌలిక వసతులను సంసిద్ధం చేయాల్సిన అవసరం ఏర్పడింది.

తరువాయి 2లో

## నేతాజీ... అస్థికల్ని తీసుకురండి

కోల్‌కతా: నేతాజీ సుభాష్‌చంద్రబోస్ అస్థికలను భారత్‌కు అప్పగించడానికి జపాన్‌లోని రెంకోజీ నగరంలోని బౌద్ధాలయ నిర్వాహకులు సిద్ధంగా ఉన్నారని, ఈ విషయంలో ఎలాంటి అవరోధాలూ లేవని ఆయన కుటుంబ సభ్యులు అంటున్నారు. అస్థికల్ని తెప్పించి, అవి భారత స్వాతంత్రోద్యమ చరిత్రలో మేరు సమానుడైన నేతాజీకి చెందినవేనని రూజువు చేయడానికి డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాలని మరోసారి విజ్ఞప్తిచేశారు. ఆయన కుమార్తె అనితా బోస్, ఇతర కుటుంబ సభ్యులు దీనిగురించి రాసిన

తరువాయి 2లో



## రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలుశిక్ష

- అరెస్టు వారెంటు జారీ చేసిన ముంబయి కోర్టు



ముంబయి: చెక్ బౌన్స్ కేసులో సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు ముంబయి కోర్టు 3 నెలల జైలు శిక్ష విధించింది. ఆయనపై నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. తీర్పు వెలువడిన నాటి నుంచి మూడు నెలల్లో ఫిర్యాదుదారుకి రూ.3,72,219 పరిహారం చెల్లించాలని ముంబయిలోని అంధేరీ మెజిస్ట్రేట్ కోర్టు ఆదేశించింది. హార్డ్‌డిస్కులను సరఫరా చేసే సంస్థకు చెందిన వ్యక్తి 2018లో రామ్ గోపాల్ వర్మకు చెందిన కంపెనీపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశారు. 2022 ఏప్రిల్‌లో రూ.5,000 నగదు పూచీకత్తుతో కోర్టు వర్మకు బెయిల్ మంజూరు చేసింది. విచారణ అనంతరం ఈ నెల 21న రామ్‌గోపాల్ వర్మకు శిక్ష

తరువాయి 2లో

# నిర్బంధానికి చట్టబద్ధత!

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా దక్షిణ సరిహద్దుల రక్షణకు 1,500 మంది తమ సిబ్బందిని పంపుతున్నామని పెంటగాన్ వెల్లడించింది. దీంతోపాటు సైనిక హెలికాప్టర్‌ను సమకూర్చుతున్నామని, పెంటగాన్ సిబ్బంది హోంలాండ్ భద్రతా విభాగానికి సహకరిస్తారని తాత్కాలిక రక్షణ మంత్రి రాబర్ట్ సేలెస్సెస్ బుధవారం తెలిపారు.

*** మెక్సికో సరిహద్దుల్లో శరణార్థ శిబిరాలు**

అక్రమ వలసదారులను వెనక్కి పంపేందుకు అమెరికా సిద్ధమైన నేపథ్యంలో.. మెక్సికో తన సరిహద్దు రాష్ట్రాల్లో శరణార్థుల శిబిరాలు ఏర్పాటు చేస్తోంది. టెక్సాస్‌లోని ఎల్‌పాసో సరిహద్దుకు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలంలో పెద్ద ఎత్తున శిబిరాలను నిర్మిస్తోంది. 'బహిష్కరణకు గురైన వారి కోసం ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరాలు ప్రారంభ దశ మాత్రమే. వలసదారుల సంఖ్య ఆధారంగా వీటిని పెంచుతాం' అని మెక్సికోలోని ఓ అధికారి తెలిపారు.

*** ట్రంప్ హెచ్చరికలను పెద్దగా పట్టించుకోని రష్యా**

మాస్కో: ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించేలా ఒప్పందానికి ముందుకు రాకపోతే మరిన్ని ఆంక్షలు విధిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలను రష్యా పెద్దగా పట్టించుకోలేదు. ఆ మాటల్లో కొత్తేం లేదని అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ స్పష్టం చేశారు. 'పరస్పర గౌరవప్రదమైన చర్చలకు సిద్ధంగా ఉన్నాం. అందుకు సంకేతాల కోసం ఎదురు చూస్తున్నాం. ఆ దిశగా ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం లేదు' అని వ్యాఖ్యానించారు.

*** చేదు నిజాన్ని క్షమాపణ మార్చలేదు ట్రంప్ నిర్ణయంపై న్యాయమూర్తుల స్పందన**

వాషింగ్టన్: క్యాపిటల్ హిల్‌పై దాడి దోషులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించడాన్ని పలువురు న్యాయమూర్తులు తప్పుబట్టారు. న్యాయమూర్తి తాన్యా చుట్కాన్ స్పందిస్తూ.. 'ఆ చేదు నిజాన్ని ఏ క్షమాపణ మార్చలేదు. శాంతియుతంగా జరగాల్సిన అధికార మార్పిడిలో చోటుచేసుకున్న ఉల్లంఘనను సరిదిద్దలేరు' అని వ్యాఖ్యానించారు. '2020 అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఎలాంటి మోసం జరగలేదు. శాంతియుతంగా జరగాల్సిన అధికార బదిలీకి నాడు ఓడిపోయినవారు ఆటంకం కలిగించడం సరికాదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొచ్చు' అని జడ్జి బెరిల్ హూవెల్ పేర్కొన్నారు. మరో న్యాయమూర్తి కొలీన్ కొల్లార్ కోటెల్ సైతం ట్రంప్ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఈ కేసుకు సంబంధించిన వీడియోలు, విచారణ రికార్డులు, జ్యూరీ తీర్పులను భద్రపరిచినట్లు తెలిపారు.

# వెల్లువెత్తిన పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

కోట్లు) వంటి ఐదు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు తెలంగాణలో రూ.91,500 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చాయి. వీటితోపాటు ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ ఐటీ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాంగణాలను పెద్దఎత్తున విస్తరించనున్నట్లు ప్రకటించాయి. ఎక్లాట్ హెల్త్ కేర్ సొల్యూషన్స్ నూతన ప్రాంగణాన్ని నెలకొల్పనుండగా.. సుహానా మసాలా, ఎకో ఫ్యాక్టరీ ఫౌండేషన్ సంయుక్తంగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఆయా సంస్థల ద్వారా రాష్ట్రంలో 25,800 మందికిపైగా ఉద్యోగావకాశాలు పొందనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పెట్టుబడులు ప్రచార శాఖ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులతో భేటీ అయిన ఆయా సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలో పెట్టుబడులకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.

*** టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ డేటా సెంటర్**

హైదరాబాద్‌లో రూ.15 వేల కోట్ల పెట్టుబడులతో 300 మెగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుకు అమెరికాకు చెందిన 'టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్' సంస్థ ముందుకొచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో జయేశ్ రంజన్, ఉన్నతాధికారులు టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ ప్రెసిడెంట్ సచిత్ అహూజాతో ఈ ఒప్పందం చేసుకున్నారు. ఏఐ ఆధారిత అప్లికేషన్లు, క్లౌడ్ సేవలు, డేటా ప్రాసెసింగ్‌కు ఈ డేటా సెంటర్ ఉపయోగపడుతుంది. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్‌తో రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యం హైదరాబాద్ స్థాయిని మరింత పెంచుతుందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. సచిత్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలు, దార్శనిక నాయకత్వం తమను ఆకట్టుకుందని తెలిపారు.

*** సోలార్ సెల్స్ తయారీ యూనిట్**

అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ స్థాపించేందుకు 'మైత్రా ఎనర్జీ' గ్రూప్‌నకు చెందిన 'అక్షత్ గ్రీన్ టెక్' కంపెనీ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. కంపెనీ తరఫున డైరెక్టర్ గిరీశ్ గెల్లి హాజరయ్యారు. ఈ కంపెనీ 6.9 గిగావాట్ల సోలార్ సెల్స్.. 6.9 గిగావాట్ల సోలార్ మాడ్యూల్స్ తయారీ యూనిట్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తుంది. ఈ ప్రాజెక్టుపై రూ.7 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. దాదాపు 2,500 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. స్థానికంగా మరింత మందికి ఉపాధి లభిస్తుంది.

హైదరాబాద్‌లో ఉర్సా క్లస్టర్స్ ఏఐ డేటా సెంటర్ హబ్

అమెరికాకు చెందిన మరో కంపెనీ 'ఉర్సా క్లస్టర్స్' రాష్ట్రంలో అత్యాధునిక ఏఐ ఆధారిత డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఈ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. కంపెనీ సీఓఓ సతీశ్ అబ్బూరి, సీఆర్ఓ ఎరిక్ వార్నర్ గురువారం ఈ ఒప్పందంపై సంతకం చేశారు. హైదరాబాద్‌లో 100 మెగావాట్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తామని కంపెనీ సీఈవో పెందుర్తి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై దాదాపు రూ.5 వేల కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించారు. మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఉర్సా భాగస్వామ్యంతో అత్యాధునిక సాంకేతిక రంగంలో రాష్ట్రం మరో ముందడుగు వేస్తుందన్నారు.

*** బ్లాక్ స్టోన్ డేటా సెంటర్**

పెట్టుబడులు, మౌలిక సదుపాయాల్లో ప్రపంచంలో అగ్రగామి సంస్థగా గుర్తింపు పొందిన 'బ్లాక్ స్టోన్' హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్‌ను నెలకొల్పనుంది. ఈ మేరకు బ్లాక్ స్టోన్ లూమినా (బ్లాక్‌స్టోన్ డేటా సెంటర్ విభాగం)తోపాటు.. జేసీకే ఇన్‌ఫ్రా.. ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రతిపాదిత డేటా సెంటర్ స్థాపనకు రూ.4,500 కోట్ల వరకు వ్యయం చేస్తారు. ఇంధన సామర్థ్యం, అధునాతన శీతలీకరణ వ్యవస్థలు, సైబర్ భద్రత ప్రొటోకాల్ అవసరాలకు సంబంధించి ఏఐ ఆధారిత సేవలను ఈ డేటా సెంటర్ అందిస్తుంది.

ప్రపంచ దిగ్గజ ఐటీ సంస్థ 'ఇన్ఫోసిస్' హైదరాబాద్‌లో తమ ఐటీ క్యాంపస్‌ను విస్తరించనుంది. పోచారంలో ఉన్న క్యాంపస్‌లో అదనంగా 17 వేల ఉద్యోగాలు కల్పించనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రణాళికలో స్పష్టం చేసింది. అందుకు అనుగుణంగా అక్కడున్న సదుపాయాలను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు ఇన్ఫోసిస్ సీఎఫ్ఓ జయేశ్ సంఘ్రాజ్‌కా గురువారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. అనంతరం ఈ ప్రకటన విడుదల చేశారు. "ఈ ఒప్పందంలో భాగంగా మొదటి దశలో ఇన్ఫోసిస్ రూ.750 కోట్ల పెట్టుబడితో కొత్త ఐటీ భవనాల నిర్మాణం చేపడుతుంది. వచ్చే రెండు మూడేళ్లలో ఈ నిర్మాణం పూర్తవుతుంది. ఈ కొత్త సెంటర్ దేశంలో ప్రముఖ ఐటీ గమ్యస్థానంగా తెలంగాణ ప్రతిష్ఠను మరింత పెంచుతుంది. ఇప్పటికే ఇన్ఫోసిస్ హైదరాబాద్‌లో దాదాపు 35,000 మంది ఉద్యోగులున్నారు" అని జయేశ్ సంఘ్రాజ్‌కా తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేసే లక్ష్యంతో అన్ని రంగాల్లో ప్రముఖ సంస్థలు, పారిశ్రామిక దిగ్గజాలకు ప్రభుత్వం తగినంత మద్దతు ఇస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

# లబ్ధిదారుల ఎంపికకు మరింత సమయం!

(మొదటి పేజీ తరువాయి)

సొంత స్థలం ఉన్నవారు 13 లక్షల మంది ప్రభుత్వం మొదటి విడతలో సొంత స్థలం ఉన్నవారికి ఇళ్లను మంజూరు చేస్తామని ప్రకటించింది. అలాంటివారు 13 లక్షల మంది ఉన్నట్లు యాప్ సర్వేలో తేలింది. అయితే, నియోజకవర్గాల్లో గ్రామాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. 'మా ప్రాంతంలో ఎన్ని ఇళ్లను మంజూరు చేశారు' అని ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్నప్పటికీ.. అధికారులు సమాధానం చెప్పలేకపోతున్నారు. రెండు జాబితాలకు (సొంత స్థలం ఉన్నవారు, లేనివారు) సంబంధించిన వివరాలను మండల స్థాయిలో ఎంపీడీవోలు, పురపాలికల్లో కమిషనర్ల లాగిన్‌లకు మాత్రమే పంపిస్తున్నారు. జిల్లా అధికారులకు, హౌసింగ్ శాఖ పీడీలకు ఈ సమాచారాన్ని అందించడం లేదు. దీంతో అధికార యంత్రాంగంలో కూడా లబ్ధిదారుల ఎంపికపై స్పష్టత కొరవడింది. ఈ నేపథ్యంలో జనవరి 26వ తేదీన పథకాన్ని ప్రారంభించినా.. లబ్ధిదారుల పూర్తి స్థాయి జాబితా రావడానికి మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నాయని హౌసింగ్ శాఖ అధికారులు అంటున్నారు. లబ్ధిదారుల జాబితాకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదం తప్పనిసరని.. ఇలాంటి ప్రక్రియలన్నీ పూర్తికావడానికి మరికొంత సమయం అవసరమని చెబుతున్నారు.

# నేడు కేంద్ర ఆర్థికమంత్రితో సీఎం చంద్రబాబు భేటీ



దిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో శుక్రవారం భేటీ కానున్నారు. దావోస్ ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు పర్యటన నుంచి ఆయన నేరుగా దిల్లీ చేరుకుంటారు. ఉదయం 11 గంటలకు ఇక్కడి నార్త్‌బ్లాక్‌లోని ఆర్థికశాఖ కార్యాలయంలో నిర్మలా సీతారామన్‌తో సమావేశమవుతారు. ఫిబ్రవరి 1న కేంద్రప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తరుణంలో రాష్ట్రం తరఫున విజ్ఞప్తులను ఆమె ముందుంచే సూచనలు కనిపిస్తున్నాయి. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ అమలు, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన నిధుల గురించి సీఎం ప్రస్తావించే అవకాశం ఉంది. అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ అందించే నిధుల అంశమూ చర్చకు రావొచ్చు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ముఖ్యమంత్రి.. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు.

# కాగ్నిజెంట్ నుంచి త్వరలో శుభవార్త

అమరావతి: పెట్టుబడులు సాధించి, యువతకు ఉపాధి అవకాశాల్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో దావోస్‌లో పర్యటిస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విరామం లేకుండా పలువురు పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు, సీఈఓలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. కాగ్నిజెంట్ నుంచి త్వరలోనే శుభవార్త రాబోతోందని లోకేశ్ చెప్పారు. దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ దేశాల ఆర్థిక సదస్సులో... కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'ఏపీని ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బయో టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగంలో డీప్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం. విశాఖ, విజయవాడ, తిరుపతి నగరాల్లో 22 లక్షల చదరపు అడుగుల కోవర్కింగ్ స్థలం అందుబాటులో ఉంది. కాగ్నిజెంట్ వృద్ధి వ్యూహాలు, ప్రాంతీయ విస్తరణ ప్రణాళికల్లో భాగంగా విశాఖపట్నం లాంటి ద్వితీయశ్రేణి నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభించండి' అని కోరారు.

**త్వరలో నిర్ణయం తీసుకుంటాం**

ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ చెప్పారు. 'సంస్థలో పనిచేస్తున్న 80వేల మంది ఉద్యోగులను టైర్ 1, టైర్ 2 నగరాలకు మార్చేందుకు ప్రణాళికలు ప్రకటించాం. గ్లోబల్ స్కిల్ ఇనీషియేటివ్‌లో భాగంగా జెనరేటివ్ ఏఐ అధునాతన సాంకేతిక నైపుణ్యాల్లో 10 లక్షల మందికి సాధికారత కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం' అని వెల్లడించారు.

**అనుసంధానం చేయండి**

వ్యాపార, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టెపా) ద్వారా స్థానిక ఉత్పత్తిదారులను యూరోపియన్ మార్కెట్‌తో అనుసంధానించేందుకు సహకరించాలని కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సెలర్ క్రిస్టెల్లా లూసియర్ బ్రాడర్డ్‌ను లోకేశ్ కోరారు. 'స్విస్ నుంచి సాంకేతిక వస్త్రాలు, యంత్రాలు, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు విడిభాగాలు, వైద్య పరికరాల తయారీలో పరిశోధనలు, అభివృద్ధి హబ్‌లు, విశ్వవిద్యాలయాల సహకారాన్ని కోరుకుంటున్నాం. ఇంజినీరింగ్, హెల్త్ సైన్సెస్, పునరుత్పాదక ఇంధన రంగంలో పరిశోధనలకు సహకరించండి' అని విజ్ఞప్తి చేశారు. ఏపీ కీలక రంగాల్లో స్విస్ కంపెనీల పెట్టుబడులకు తమ వంతు సహకారం అందిస్తామని క్రిస్టెల్లా హామీ ఇచ్చారు.

# నేతాజీ అస్థికల్ని తీసుకురండి

(మొదటి పేజీ తరువాయి)

లేఖలపై ప్రధానమంత్రి కార్యాలయం, భారత ప్రభుత్వం స్పందించాలని నేతాజీ 128వ జయంతి సందర్భంగా ఆయన మనవడు చంద్రకుమార్‌బోస్ విజ్ఞప్తి చేశారు. "స్వాతంత్ర్యం సిద్ధించాకే నేతాజీ భారతావనికి తిరిగి రావాలనుకున్నారు. పోరాడుతూ అసువులు బాసిన కారణంగా ఆయన కోరిక నెరవేరలేదు. ఆయన అస్థికలు జపాన్‌లో ఉండటం అపచారం. అవి నేతాజీవే అనడానికి 10 సంస్థలు వెలువరించిన విచారణ నివేదికలే సాక్ష్యం" అని చెప్పారు. మోదీ నివాళి: వికసిత భారతావనిని సాధించేందుకు పౌరులందరూ ఐక్యంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. నేతాజీ జయంతి సందర్భంగా ఆయన పుట్టిన నగరం కటక్‌లో నిర్వహించిన పరాక్రమ్ దివస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. దేశాన్ని బలహీనపరచాలని కోరుకుంటున్న శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వం అండమాన్ నికోబార్ దీవులకు నేతాజీ పేరు పెట్టడంతోపాటు ఇండియాగేట్ వద్ద ఆయన భారీ విగ్రహాన్ని స్థాపించిందని గుర్తుచేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, మమతాబెనర్జీ సహా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నేతాజీకి నివాళులర్పించారు.

# 'ఐటీకి'.. ఐకానిక్ భవనం.. విశాఖలో సిద్ధంగా 11 అంతస్తులు

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకోసం విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)కు చెందిన ఐకానిక్ భవన సముదాయాన్ని సిద్ధం చేస్తున్నారు. దీన్ని ఫిబ్రవరి మొదటి వారంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభించాలని భావిస్తున్నారు. నగరం నడిబొడ్డున నౌక ఆకారంలో 11 అంతస్తుల్లో బహుళ అంతస్తుల కార్ల పార్కింగ్ సదుపాయం (ఎంఎల్‌సీపీ) నిర్మిస్తున్నారు. ఇందులో ఐదు అంతస్తుల్లో 1.90 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని పార్కింగ్‌కు, ఆరు అంతస్తుల్లోని 1.65 లక్షల చదరపు అడుగులను కార్యాలయ అవసరాలకు ఉపయోగించనున్నారు. అత్యాధునిక సౌకర్యాలు, పార్కింగ్ వసతులతో అందుబాటులోకి తెచ్చిన ఈ భవనాన్ని గాలి, వెలుతురు వచ్చేలా, సుందరంగా కనిపించేలా అద్దాలతో నిర్మించారు.

**కార్యకలాపాలు ప్రారంభిస్తే...**

గ్లోబల్ కేపబులిటీ సెంటర్, డేటా ఇంక్యుబేషన్ సెంటర్లకు వీలుగా సువిశాల ప్రాంగణాలు సిద్ధంగా ఉండటంతో ఈ భవనం మొత్తాన్నీ జీసీసీలకు, బహుళ జాతి సంస్థలకు కేటాయించాలనే ఆలోచన ఉంది. వెంటనే కార్యకలాపాలు ఆరంభించి, యువతకు ఉపాధి కల్పించే పేరున్న సంస్థ కోసం రాష్ట్రప్రభుత్వం ఎదురుచూస్తోంది. నగరం మధ్యలో భవనం ఉండటంతో ప్రముఖ సంస్థలు వస్తే ఒక బ్రాండింగ్ ఏర్పడుతుందని భావిస్తున్నారు. దావోస్‌లో సీఎం పర్యటన ముగియడంతో దీని మీద ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.


# రామ్ గోపాల్ వర్మకు 3 నెలల జైలుశిక్ష

(మొదటి పేజీ తరువాయి)

విధిస్తూ అంధేరీ మేజిస్ట్రేట్ వై.పి.పూజారి తీర్పునిచ్చారు. శిక్ష అమలుకుగాను వర్మపై బెయిలుకు వీలులేని అరెస్టు వారెంట్ జారీ చేశారు. తీర్పు వెలువరించిన రోజు రామ్ గోపాల్ వర్మ కోర్టుకు హాజరు కాలేదు. అంధేరీ కోర్టు తీర్పుపై వర్మ స్పందిస్తూ...'ఇది 7 ఏళ్ల క్రితం జరిగిన విషయం. నా మాజీ ఉద్యోగికి సంబంధించిన రూ.2.38 లక్షల చెక్ బౌన్స్ కేసు. ప్రస్తుతం కేసు కోర్టులో ఉన్నందున ఇంతకు మించి ఏమీ చెప్పలేను' అని అన్నారు.

# రేషన్‌కార్డుల కోసం ట్రాన్స్‌జెండర్ల దరఖాస్తులు

*** సాంకేతిక సమస్యలతో ఇవ్వలేమంటున్న అధికారులు**




కరీమాబాద్ (వరంగల్) : తమకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని వరంగల్ జిల్లా పరిధిలోని 33వ డివిజన్‌కు చెందిన సుమారు 93 మంది ట్రాన్స్‌జెండర్లు గురువారం జరిగిన వార్డు సభలో అధికారులకు దరఖాస్తులు ఇచ్చారు. కాగా.. వారికి రేషన్‌కార్డు జారీ ప్రక్రియ అంత సులభం కాదని అధికారులు పేర్కొంటున్నారు. వీరంతా ముందు వారి తల్లిదండ్రులతో కలిసి తీసుకున్న కార్డుల్లో పురుషులుగా నమోదై ఉంటారన్నారు. ఆ రేషన్‌కార్డులకు ఆధార్ లింక్ చేయడంతో కొత్తవి ఇవ్వలేమని చెబుతున్నారు. చాలామంది ట్రాన్స్‌జెండర్లు కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేస్తున్నా.. ఆధార్ లింక్ వల్ల ప్రత్యేకంగా కార్డుల జారీకి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. హిజ్రాల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఓరుగంటి లైలా మాట్లాడుతూ.. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు.

# ఐటీ ఉద్యోగులను తక్కువ చేసి చూడొద్దు: కేటీఆర్

హైదరాబాద్: "నన్ను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్లకి ఒకటే చెప్పదలుచుకున్నాను. ఐటీ ఉద్యోగులను ఎప్పటికీ తక్కువ చేసి చూడొద్దు" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో గురువారం ఆయన పోస్ట్ చేశారు. "ఐటీ పరిశ్రమల్లో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి చాలా అవసరం. కానీ సంచుల కొద్దీ డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, దిల్లీ బాసులకి డబ్బులు పంపడానికి ఇవేమీ అవసరం లేదు. ఐటీ, అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములకు సలాం. మీ విద్యార్హతలకు, నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటివాళ్లు ప్రవేశపెట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం" అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఘనంగా సంవిధాన్ గౌరవ్ అభియాన్



గుమ్మడిదల, జనవరి 23: గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామపంచాయతీ ఆవరణలోని దళితవాడలో ప్రధాని మోడీ ఆదేశాల మేరకు మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు కావలి ఐలయ్య ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అనివర్గ గడపగడపకు వెళ్లి భారత రాజ్యాంగం గురించి వివరించారు. ,జవహర్ లాల్ నెహ్రూ హయామ్ లో అంబేత్కర్ రాజీనామా చేసిన సమాచారాన్ని, అదే విధంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే దాదాసాహెబ్, భారతరత్న అవార్డు ప్రధానం చేయడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు ముత్యాలు గౌడ్, సంజీవ, తుజిల్ పురం రాజు, విజయ్, కృష్ణ ముదిరాజ్, శ్రీనివాస్ యాదవ్, అన్నారం తాళ్ల నరసింహ, సింగారి రాజన్న తదిరులు పాల్గొన్నారు.

# నేటి తరం యువత నేతాజీని ఆదర్శం గా తీసుకోవాలి

* **యువజన నాయకులు**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : నేటి తరం యువత నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ను ఆదర్శం గా తీసుకుని తమ వంతు భాధ్యత గా దేశ సేవకు ముందుండాలని యువజన నాయకులు జల్దా లక్ష్మి నాథ్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి లోని వెంకట్రామా రెడ్డి నగర్ లో నేతాజీ యువజన సంఘం వారు నిర్వహించిన వేడుకలలో ఆయన తో పాటుయువజన నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అజాద్ హింద్ ఫౌజ్ సేనాని, బ్రిటిష్ వారి దాస్య శృంకలాల నుండి భరత జాతిని విముక్తి గావించ డానికి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన యోధుడు నేతాజీ అని అన్నారు. ఈ కార్యక్రమం లో యువజన నాయకులు కార్తీక్ గౌడ్, రషీద్, సంతోష్, కనక రాజు, సంతోష్ బాబు,అన్సార్,సాయి,రాజేష్, మెహబూబీ, తిమ్మయ్య, నీలగిరి, అలాఉద్దీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచశీల పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలు



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం మూసా పేట లోని పంచశీల స్కూల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మూసా పేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ సేవ కార్యక్రమాల నిర్వహణతో ఎందరికో స్ఫూర్తి గా నిలిచిన హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి పదిమందికి సహాయం చేసే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ సాజిత్, హార్ట్ టూ హెల్ప్ రవి నాయక్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సుప్రీంకోర్టు ఆదేశానుసారం

# ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

* **సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జనగామ జిల్లా ఇంఛార్జి ఎలమకంటి నాగరాజు**




హైదరాబాద్, (ప్రజా స్ఫూర్తి) : హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొని, జనగాం జిల్లా ఇంఛార్జి గా ఏలమకంటి నాగరాజు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్. చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గౌసుద్దీన్ మహమ్మద్ షేక్, రాజు, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

* **ముస్తాబాద్ బీఆర్ఎస్ నాయకులు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ సభల పేరుతో కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలందరికీ మహాలక్ష్మి పథకం కింద 2500 , రూపాయలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధులకు 4000, పెన్షన్ ఇవ్వాలని, ఆరు గ్యారెంటీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెడుతూ కాలాన్ని గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రెండు పంటలకు కలిపి 15 వేల రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో ముస్తాబాద్ మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, గూడూరి భరత్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు నల్లా నరసయ్య, సీనియర్ నాయకులు, మెంగని మనోహర్, కోడె శ్రీనివాస్, చుంచు సుధాకర్, తదితరులున్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి


- **చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రి ఆకస్మికంగా తనిఖీ**
- **ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు కాంపౌండర్లకు శివకాశి నోటీసులు**
- **జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేలా వైద్యులు పని చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారు, ఎంత మంది సిబ్బంది విధులకు గైర్హాజరయ్యారని ఆరా తీశారు. విధులకు గైర్హాజరైన వైద్యులకు, సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జనరల్ సర్జన్ డాక్టర్ వివేక్, న్యాచురోపతి డాక్టర్ గీత, కాంపౌండర్లు అశ్విని, మెర్సీ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. ఆస్పత్రిలోని ల్యాబ్ ను, ఓ.పి రిజిస్టర్ ను పరిశీలించారు. ప్రతి రోజు ఎంత మంది రోగులు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫార్మాసిస్ట్ ను మందుల స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన మేరకు మందులను అందుబాటులో ఉంచాలన్నారు . ఆస్పత్రికి వచ్చిన రోగులను టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు పంపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లేబర్ రూమ్ ను పరిశీలించి, ప్రైవేట్ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న వార్డులను కలెక్టర్ పరిశీలించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని, ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు. నిర్మాణంలో ఉన్న 100పడకల ఆస్పత్రి భవన పనులను పరిశీలించారు. నూతన భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఆయన వెంట చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఆసుపత్రి సూపరిండెంట్ అలివేలు, వైద్యులు, సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

* **విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, ఇప్పటి నుంచే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ సూచించారు. గంభీరావుపేట మండలం ముచ్చర్ల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్స్ ను గురువారం పంపిణీ చేశారు. జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమైందని, ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల్ల శ్రీనివాస్ గౌడ్, ముస్తాబాద్ మండల అధ్యక్షులు కదిరే పరశురాం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. వెంకటేశ్వర్ రెడ్డి, శంకర్, నరేందర్, తిరుపతి తదితరులున్నారు.

# మిత్రునికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

* **వైద్య ఖర్చులకు రూ.34,200 ఆర్థిక సహాయం**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న తోటి మిత్రుని వైద్యానికి సహాయం అందించి స్నేహితులు అండగా నిలిచారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి చెందిన మ్యాకల రాజ నరసయ్య గత కొద్దిరోజుల నుంచి బ్రెయిన్ లో ఇన్ఫెక్షన్తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తమ తోటి మిత్రుని వైద్యం కొరకు క్రాంతి యూత్ సభ్యులు విరాళంగా సేకరించిన 34,200 రూపాయలను ఆర్థిక సహాయంగా గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి మరింత సహాయం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో క్రాంతి యూత్ సభ్యులు చెంగల బాలరాజు, జంగ బాలకిషన్, జంగా కృష్ణ, మండల నరసింహులు, మండల భూమయ్య, ఈసరి ఆంజనేయులు, మ్యాకల నరేష్, పాటి రాజు, జంగా వెంకటేష్, చంగల్ మహేష్, జంగా విజయ్, మెరుగు కిరణ్ కుమార్, కొప్పు దేవరాజు, జంగా బాలకిషన్, దోసల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

# చిత్తశుద్ధి ఉంటె అర్హులైన వాలందరికీ రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు ఇవ్వాలి

* **బీజేపీ నేత సామల పవన్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజంగా చిత్తశుద్ధి ఉంటె అర్హులైన వాలందరికీ రేషన్ కార్డు , ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు ఇవ్వాలని బీజేపీ నేత సామల పవన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల జీవితాలతో, వారి కష్టాలతో చెలగాటం ఆడుతుందన్నారు. ఇంతకు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు వచ్చినట్టా!! లేక వచ్చి రానట్టా ??? అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం 6 గ్యారంటీలు 66 మోసాలతో గద్దెనెక్కి ఈ రోజు ప్రజా పాలన పేరుతో, గ్రామ సభ, వార్డు సభ అంటూ మీరు ప్రజలకు తీర్చలేని ఆశలు పెడుతూ నిరాశకు గురి చేస్తున్నారన్నారు. బీజేపీ పార్టీ నుండి ప్రజలపక్షాన నిలబడి ప్రభుత్వం తో పోరాడుతామన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవరకు విశ్రమించకుండా కష్టపడ్తామన్నారు.**

## ముస్తాబాద్ లో ప్రశాంతంగా గ్రామసభ

* **అర్హుల జాబితా ప్రకటించిన అధికారులు**
* **మళ్లీ దరఖాస్తు చేసుకున్న పేర్లురాని అర్హులు**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు ప్రభుత్వ పథకాలకు సంబంధించి ముస్తాబాద్ మండల కేంద్రంలో అర్హుల జాబితాను ప్రకటిస్తూ గురువారం నిర్వహించిన గ్రామసభ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. ముస్తాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో అధికారులు సర్వే ద్వారా సేకరించిన సమాచారం మేరకు నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేస్తూ జాబితా విడుదల చేసి, ఈ సభలో ప్రకటించారు. జాబితాలో పేర్లు రాని అర్హులైన ఎవరు ఆందోళన చెందకుండా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్రెడ్డి మాట్లాడుతూ జాబితాలో పేర్లు రాని ఎవరు కూడా ఆందోళన గురికా వద్దని, ప్రజా ప్రభుత్వంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా పనిచేస్తుందని, జాబితాలో పేర్లు రాని వారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ స్పెషల్ ఆఫీసర్, తాహసిల్దార్ సురేష్, పంచాయతీ కార్యదర్శి రమేష్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేస్తా

* **కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పాఠశాలల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి కి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన జగద్గిరిగుట్ట చైతన్య విద్యానికేతన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి గురువారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఫిబ్రవరి 4వ తేదీ నుంచి నిర్వహించనున్న మండల స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఎమ్మెల్యే ని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరికి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ట్రస్మా నూతన అధ్యక్షులుగా నియమితులైన శివరాత్రి యాదగిరి ని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా కోశాధికారి పరశురాం గౌడ్, కుత్బుల్లాపూర్ ట్రస్మా అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతిరెడ్డి, అసోసియేషన్ సభ్యులు నర్సిరెడ్డి, వనజ, అశోక్, ఛాయా, ప్రవీణ్, కుమార్, బలవంత్, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## ప్రదాని తో మాట్లాడి ఎన్ఎఫ్ సి ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

* **రాజ్యసభ ఎంపి క్రిష్ణయ్య**



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఎన్ ఎఫ్ సి ఉద్యోగులు, కార్మికులను ప్రధానమంత్రి నరేంద్రమోడి దగ్గరకు తీసుకువెల్లి సమస్యలు పరిక్షరించేందుకు కృషి చేస్తానని రాజ్యసభ సభ్యులు అర్.క్రిష్ణయ్య తెలిపారు. ఎన్ ఎఫ్ సి ఉద్యోగులకు, కార్మికులకు అందిస్తున్న సిహెచ్ఎస్ఎస్ పథకాన్ని సిజిహెచ్ఎస్ఎస్ గా మార్చడంతో సంస్థ ఉద్యోగులకు, కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎన్ఎఫ్ సీ అన్ని కార్మిక సంఘాలు కలసి ఎన్ ఎఫ్ సి ఇండస్ట్రీయల్ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో గురువారం సంస్థ మెయిన్ గేట్ వద్ద దర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాజ్యసభసభ్యులు అర్.క్రిష్ణయ్య ముఖ్య అతిదిగా పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన దర్నాలో ఎంపి క్రిష్ణయ్య మాట్లాడుతూ దేశ రక్షణ రంగంలో కీలకమైన ఎన్ఎఫ్సి ఉద్యోగులు, కార్మికులు అడిగింది చిన్న విషయమని ప్రధానమంత్రితో మాట్లాడి సమస్యల పరిక్షరానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే రక్షణరంగం పటిష్టంగా ఉండాలని రక్షణ శాఖలో ముఖ్యమైన ఉద్యోగుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగాల్లో ఎన్ ఎఫ్ సి ప్రత్యేకమైనదని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించుకుందామని కార్మికులు అందరు ఐకమత్యంగా ఉండాలని సుచించారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఫోన్లో మాట్లాడి సమాయభవం వల్ల రాలేక పోయినని కేంద్ర ప్రభుత్వంతో మాట్టాడి సమస్యలు పరిక్షరించేందుకు కృషి చేస్తానని తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.రతన్ సింగ్, అధ్యక్షుడు టిఆర్ దేవకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ మురళీధర్ గౌడ్, కోషాధికారి ఎమ్ భరత్ కుమార్, యూనియన్ ప్రతినిదులు రఫేష్ ప్రసాద్, రంఘనాధరావు, యాకుబ్, కోటొబాబు, క్రిష్ణంరాజు, భోసుబాబు, హన్మంత్, నరేష్ కుమార్, శ్రీనివాసులు, శ్రీశైలం, సుబేదార్ ఆలీఅహ్మద్ పెద్ద ఎత్తున్న కార్మికులు పాల్గొన్నారు.

### 23వ వార్డులో...

# ఇందిరమ్మ వార్డు సభ విజయవంతం



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం మున్సిపాలిటీ 23వ వార్డు కూలీ లైన్లో జరిగిన వార్డు సభ విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తూ అర్హులైన పేదలందరికీ న్యాయం చేసే దిశగా.. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ,రైతులకు బోనస్ రైతు భరోసా, భూమిలేని కాయ కష్టం చేసేనిరుపేదలకు సంవత్సరానికి 12 వేలు, అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇంటి స్థలాలు, అర్హులైన ప్రతి ఒక్కరికి తెల రేషన్ కార్డులతో పాటు సన్నబియ్యం, త్వరలో ఉగాది తర్వాత అర్హులైన వితంతు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు , ప్రజలకు ఇచ్చిన హామీలను ఒకదాని వెంట ఒకటి అమలు చేయటం జరుగుతుందని చెప్పారు. పేదల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కోసం అను నిత్యం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మల్లు భట్టి విక్రమార్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు స్థానిక శాసనసభ్యుల కూనంనేని సాంబశివరావు, అధికారులను అభినందించారు.23వ వార్డులో 259 మందికి ఇందిరమ్మ ఇంటి స్థలాలు, 104 మందికి ఇందిరమ్మ ఇండ్లు, 15 మంది కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు, మరో 95 మంది కుటుంబ సభ్యులనురేషన్ కార్డుల్లో పేర్లు యాడింగ్ చేసి అర్హుల లిస్టులను గ్రామసభలో చదివి వినిపించి అర్హుల జాబితాను గ్రామసభ వద్ద గోడకు వార్డు ప్రజలకుసమాచారం నిమిత్తం అతికించడం జరిగింది.ఇంకా ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇండ్ల కోసం 90 దరఖాస్తులు, రేషన్ కార్డుల కోసం 112 దరఖాస్తులను అధికారులు ప్రజల వద్ద నుండి స్వీకరించడం జరిగింది.ఈ వార్డు సభలో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి, మరియు వార్డు ప్రత్యేక అధికారి రెవెన్యూ ఆర్ఐ అలీ, వార్డు ఆఫీసర్ జి .కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కత్తెర రవీందర్, బత్తుల సురేష్, కాకటి సందీప్, మామిడిపల్లి బుచ్చి రాములు, బండి గోపి, త్రీ టౌన్ ఎస్ఐ మస్తాన్, వార్డ్ ఆర్పి మీరాబాయి, అంగన్వాడి టీచర్లు ప్రసన్న లక్ష్మి ,గోగిరాధ, రజని, సుజాత, మున్సిపల్ రెవిన్యూ అధికారులు సిబ్బంది వార్డు పెద్దలు, వార్డు ప్రజలు, మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## మహిళల ప్రశ్నలకు అధికారులు పరార్....

* **అర్హులైన వారికి అన్యాయం చేస్తున్న ప్రభుత్వం...**





దమ్మపేట, ప్రజాస్ఫూర్తి: దమ్మపేట మండలంలో గురువారం నిర్వహించిన గ్రామసభ అత్యంత రసభరితంగా కొనసాగినది కాంగ్రెస్ నాయకత్వాన్ని ప్రశ్నించాలి అనుకున్న ప్రతి ఒక్కరు కి ఈ గ్రామ సభ ఒక ఆయుధంలా మారింది మండల అధికారులపై ప్రజలు విస్తృతంగా విరుచుకుపడ్డారు, మాకు ఎటువంటి న్యాయం చేశారు మీరు అంటూ ప్రశ్నించారు.రేషన్ కార్డు జాబితాలో అర్హులైన మాలాంటి నిరుపేదల పేర్లు కాకుండా ధనవంతుల పేర్లు రావడంతో ప్రజలు అధికారులపై ఆవేదన వ్యక్తం చేయగా ఈ క్రమంలో అధికార పార్టీ నాయకులు కలగజేసుకోగా గ్రామ సభలో తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. ఇదే క్రమంలో మాస్ లైన్ పార్టీ మండల నాయకులు పందురి వీరబాబు ప్రభుత్వ అధికారులపై ప్రజలకు జరిగిన అన్యాయం గురించి సంబంధిత అధికారులు ప్రశ్నించారు. అదేవిధంగా మండలంలోని మహిళలందరూ అసలు ఇల్లు లేని వారు ఎంతమంది ఉండగా ఇల్లు ఉన్నవారికి ఇల్లేవటం మరియు రేషన్ కార్డు అవసరమనేది లేనివారికి కార్డును కలిగించడం ఎంతవరకు ప్రభుత్వానికి న్యాయం అని అధికారులపై విరుచుకుపడ్డారు అలాగే ఈ గ్రామ సభకు ఎమ్మెల్యే ఎందుకు రాలేదు అంటూ పలువురు ప్రశ్నించారు. అసలు ప్రభుత్వం చేసిన సర్వే అంత న్యాయబద్ధకంగా ఉంటే గ్రామసభలో పోలీస్ సిబ్బంది అవసరమ ఏం ఉంటుంది గ్రామ సభ చివరి వరకు ఎస్సై కానిస్టేబుల్ పరిధిలో నిర్వహించే అవసరమేంటంటూ ప్రజలు అధికారులను సూటిగా నిలదీశారు.ఈ గ్రామసభ ముఖ్య ఉద్దేశం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డుల సవరణ రైతు భరోసా ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా వంటి వాటికోసం ఏర్పాటు చేసినది కానీ గ్రామ సభలో అర్హులైన పేదవారికి ఎటువంటి న్యాయం జరగలేదని ఇక ముందైనా జరుగుతుందా అని ప్రజలు తీవ్ర వాగ్వాదానికి దిగినారు ప్రజలకు మరియు ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకులకు సమాధానం చెప్పలేని అధికారులు గ్రామసభ మధ్యలోనే వెనకాల నుంచి వెళ్లిపోవడం ఏంటి అంటున్న ప్రజలు హేళనగా చెపుతున్నారు.



### ఎస్ఎఫ్ఐ 4వ జిల్లా

## మహాసభలను జయప్రదం చేయండి

* **ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్**

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీలలో జరగనున్న భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 4వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ పిలుపునిచ్చారు.ముస్తాబాద్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహాసభల కరపత్రాలను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యార్థుల పక్షాన నిలబడుతూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుతుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న విద్యార్థుల సమస్యలు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని, జిల్లా వ్యాప్తంగా గురుకులాలు, కేజీబీవీలు, హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తులో విద్యారంగ అభివృద్ధి కొరకు నూతన కర్తవ్యాలు, తీర్మానాలను రూపొందించుకొని జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి 4వ ఎస్ఎఫ్ఐ మహాసభలు ఉపయోగపడతాయని అన్నారు. మహ సభలను జిల్లాలో విద్యార్థులు, మేధావులు, ఉపాధ్యాయులు, జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు బండి ప్రణయ్ దయానంద, గణే శ్యామ్, దీక్షిత, కీర్తన, అనిల్, శ్రావణి, శైలజ, కీర్తిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



కాప్రా, (ప్రజాస్ఫూర్తి) : భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రత్యేకస్థానం పొందారని కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి అన్నారు. గురువారం కాప్రా డివిజన్ నేతాజీనగర్ చౌరస్తాలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలో ఆమె తో పాటు మేడ్చల్మల్కాజిగిరి జిల్లా వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ జి విఠల్ నాయక్ లు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి , నరేందర్ గౌడ్ , సంతోష్ చారీ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి

* **నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి**




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేలా కృషి చేస్తామని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి అన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆమె తో పాటు ఎన్ ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి లు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మెయిన్ రోడ్డు మంజీరా వాటర్ ట్యాంక్, 14వ డివిజన్ వెంకటరాయ నగర్, 12 డివిజన్ సెట్విన్ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ , సాయినాథ్ నగర్ కాలనీ శివాలయం వద్ద టాయిలెట్స్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 14వ డివిజన్ కార్పొరేటర్ కర్నాటి రాజేశ్వరి వెంకయ్య చౌదరి, చిట్ల దివాకర్,ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఇందిరా, మాజీ సర్పంచ్ వడ్ల నాగేష్ చారి, జగన్ యాదవ్, జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, డివిజన అధ్యక్షులు మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, కృష్ణమరాజు, ఏలూరు సత్య (నాని), శ్రీశైలం యాదవ్, పృద్వి,వర్మ రాజు, మౌలేశ్వరరావు, చెరుకుపల్లి మహేష్, ప్రశాంత్ రెడ్డి, రామానాయుడు, కాంగ్రెస్ పార్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది

**: జిల్లా కలెక్టర్ జితేష వి. పాటిల్.**

* **విమానాశ్రయ ఏర్పాటు ద్వారా వాణిజ్య రంగం అభివృద్ధి**
* **కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**





ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా వాసుల చిరకాల వాంఛ అయినటువంటి విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. గురువారం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి గాను అనువైన స్థల అధ్యాయనకి కేంద్రం నుండి ఆరుగురు ఏరో ప్లానింగ్ అధికారి అబ్దుల్ అజీజ్,ఆర్కిటెక్చర్ అధికారి మొహమ్మద్ సాకిబ్,ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్తా, సి.ఎన్.ఎస్ అధికారి ఆర్.దివాకర్, ఇంజనీరింగ్ అధికారి సి, మనీష్ జోన్వాల్ ,ఎఫ్ పి డి అధికారి ప్రవీణ్ ఉన్నికృష్ణన్ సభ్యులతో కూడిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏ ఏ ఐ) బృందం కొత్తగూడెం గరీబ్ పేట చుట్టూ సుజాతనగర్, చుంచుపల్లి కొత్తగూడెం మండలాల పరిధిలో పర్యటించారు.

* **జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది: జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బృంద సభ్యులకు విమానాశ్రయ ఏర్పాటుకు ఈ స్థలం గుర్తించడానికి గాను గల కారణాలను జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చిరకాల వాంఛ అని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆస్పిరేషన్ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం మ్యాప్ ద్వారా స్థలం యొక్క వివరాలను సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుందని దానికి గాను కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ఎయిర్పోర్ట్ స్థాపనకు సాధ్య అసాధ్యాల ను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. విమానాశ్రయ స్థాపనకు గాను మొత్తం 950 ఎకరాల భూమిని సూచించామని దీనిలో 20 నుండి 30 శాతం పట్టా భూములు, 70 శాతం అవి భూములు ఉన్నాయని తెలిపారు. కేంద్ర బృంద సభ్యులకు విమానాశ్రయం ఏర్పాటు వల్ల జిల్లా కి జరిగే అభివృద్ధి గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బృంద సభ్యులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం వలన ఆంధ్రప్రదేశ్,చత్తీస్గడ్ రాష్ట్రాలకు అనుసంధానం గా ఉంటుందని ఆయన వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దేశంలోనే రెండవ ప్రాముఖ్యత కలిగిన రామ మందిరం అని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. అనంతరం బృంద సభ్యులకు రెవెన్యూ ఫారెస్ట్ మైనింగ్ విద్యుత్ ఇరిగేషన్ ఇంజనీరింగ్, సర్వే అధికారులు విమానాశ్రయ ఏర్పాటుకు సూచించిన భూమి అనుకూలతను మరియు పూర్తి వివరాలను బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు విమానాశ్రయ ఏర్పాటుకు స్థల లో ఉన్నటువంటి వనరులు, రహదారులు, గుట్టలు ఏమైనా ఉన్నాయా, నిర్మాణానికి సాధ్య మరియు అసాధ్యాలను పరిశీలించారు. వ్యూ పాయింట్ ద్వారా మొత్తం స్థలంను వీక్షించి ఫోటోలు తీసుకున్నారు. స్థల పరిశీలన అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర బృంద సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో 481 గ్రామపంచాయతీలు 12 లక్షల జనాభా ఐదు నియోజకవర్గాలు మరియు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా భౌగోళిక స్వరూపాన్ని మ్యాప్ ద్వారా సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లాలో సీతారామచంద్ర స్వామి దేవస్థానం, పర్ణశాల విశిష్టతను, కిన్నెరసాని జింకల పార్క్, సింగరేణి కోల్డ్ బెల్ట్, రెండు థర్మల్ పవర్ స్టేషన్లు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ బోర్డ్, నవభారత్, ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీలు , ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి నెలకొండపల్లిలో బుద్ధ స్తూపం, గ్రానైట్ పరిశ్రమలు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మిర్చి , ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ప్రపంచ నలుమూలల నుండి జిల్లాకు పర్యటనకు వాణిజ్య అవసరాలకు సభ్యులకు తెలియపరిచారు. జిల్లాలో పర్యాటక , వాణిజ్య రంగం అభివృద్ధికి విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ కేంద్ర బృంద సభ్యులకు తెలిపారు.

* **రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితో జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు**
* **ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితో జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు దేశ విదేశాల నుండి వాణిజ్య,పర్యాటక అవసరాల నిమిత్తం ప్రజలు ప్రయాణించవలసి వస్తుందని, హైదరాబాదు నుండి జిల్లాకు ప్రయాణం సాగించాలంటే ఆరు గంటల సమయం పడుతుందని జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని సభ్యులకు తెలిపారు. స్థల పరిశీలన నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి బృంద సభ్యులను ఆయన కోరారు. దానికి కాను అవసరమైన అన్ని నివేదికలను అందిస్తామని తెలిపారు.

* **విమానాశ్రయ ఏర్పాటు ద్వారా జిల్లా అభివృద్ధికి దోహదం :ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో ముందంజలో ఉందని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే పరిశ్రమలు జిల్లాలోని అధికంగా ఉన్నాయని, జాతీయ అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ప్రయాణానికి మరియు పర్యాటక రంగ అభివృద్ధికి విమానాశ్రయం ఏర్పాటు చాలా ముఖ్యమని సభ్యులకి తెలిపారు. అనంతరం బృంద సభ్యులు మాట్లాడుతూ అన్ని జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను పరిశీలించి త్వరితగతిన నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. అనంతరం విమానాశ్రయ ఏర్పాటుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులను శాలువా మరియు మేమంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, సిపిఓ సంజీవరావు, ఎంపీటీసీఎల్ ఎస్సీ మహేందర్,ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చిన్నతనము నుండే చక్కని శిక్షణ, బోధన అందచేయాలి

* **తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ**



శేరిలింగంపల్లి, ప్రజాస్ఫూర్తి : భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులకు చిన్నతనము నుండే చక్కని శిక్షణ, బోధన అందచేయాలని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ అన్నారు. విజ్ఞాన్స్ వరల్డ్ వన్ పాఠశాల 11 వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ వర్మ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవవర్మ మాట్లాడుతూ వసుధైక కుటుంబం" అన్న భారత సూక్తిని ప్రతిబింబిస్తున్న "వరల్డ్ వన్" స్కూల్ పేరు, పేరుకు తగినట్లే ప్రపంచస్థాయి హంగులు, విశాల మైదానాలు, పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం నన్ను ఆకట్టుకుందన్నారు. ఇలాంటి వాతావరణంలో విద్యార్థులు అద్భుతంగా రాణిస్తారని తెలియజేశారు., మరి ముఖ్యంగా విలువలను నేర్పించగలగాలని, ఈ విషయంలో మేధావులు ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన్ వరల్డ్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. వందన వార్షిక నివేదికను సమర్పించారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన ఘన విజయాలను తెలియజేశారు. గత ఏడాది పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థుల విద్యార్థులు నిర్వహించిన సేవాకార్యక్రమాలను స్క్రీన్ ద్వారా చూపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమములో విజ్ఞాన్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. సందీప్ క్రాంతి కిరణ్, ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్స్, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో విషాదం.. ఖోఖో ఆడుతూ కుప్పకూలిన విద్యార్థి

నార్నూర్: ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విషాదం చోటు చేసుకుంది. ఖోఖో ఆడుతూ తొమ్మిదో తరగతి విద్యార్థి బన్నీ (14) ఒక్కసారిగా కుప్పకూలాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గణతంత్ర దినోత్సవం కోసం పాఠశాలలో ఆటలు ఆడిస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. బాలుడు బన్నీకి గతంలో గుండె సంబంధిత చికిత్స చేసి స్టెంట్లు వేసినట్టు సమాచారం.



## డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ప్రవేశపెట్టడం గమనార్హం

ప్రజాస్ఫూర్తి, హైదరాబాద్ : రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్ యొక్క అన్ని పోలీస్ స్టేషన్ల కమ్యూనికేషన్ వ్యవస్థను అనలాగ్ నుండి డిజిటల్ కు గురువారం మార్చారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ ఇక నుండి కమిషనరేట్ ఆఫీస్ నుండి మహేశ్వరం జోన్ పరిధిలోని 1715 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో మొత్తం 10 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ల అధికారులు , సిబ్బందితో ఎటువంటి అంతరాయం లేకుండా సత్వర సమాచారం అందించడం సాధ్యమవుతుందన్నారు. ఈ డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థ భారతదేశంలోనే తొలిసారిగా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్లో ప్రవేశపెట్టడం గమనార్హం. ఇందుకోసం ఎటువంటి అదనపు వ్యయం అవసరం లేకుండా అందుబాటులో ఉన్న సాంకేతిక పరికరాల సహాయంతోనే ఈ నూతన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది అని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కమిషనరేట్ పరిధిలోని మిగిలిన జోన్లలో కూడా ఇటువంటి వ్యవస్థనే ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐజి ఐటీ అండ్ కమ్యూనికేషన్ జె.శ్రీనివాసరావు, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ జి.నరసింహా రెడ్డి, ఎస్పీ ఆర్.జె.సుధాకర్, అదనపు డీసీపీ అడ్మిన్ శివకుమార్, డీఎస్పీ జి.బాబు, డీఎస్పీ జి.శ్రీనివాసులు, ఏసీపీ ఐటి సెల్ నరేందర్ గౌడ్, ఎసిపి సిసిఆర్బి రమేష్, ఇన్స్పెక్టర్లు జి.మురళీ కృష్ణా రెడ్డి, ఎ.భాను ప్రసాద్, ఎన్.జ్ఞాన సుందరి, సబ్ ఇన్స్పెక్టర్లు ఎస్.నరేందర్ రెడ్డి, స్వామిజి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బొంతు శ్రీదేవి యాదవ్ ని కలిసిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు



ప్రజాస్ఫూర్తి, కాప్రా : మేడ్చల్ మల్కాజ్గిరి ఆల్ ఇండియా బంజారా సంఘ్ అధ్యక్షుడుగా ఎన్నికైన డి శ్రీనివాస్ నాయక్ గురువారం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆయనకు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు హనుమంత్ నాయక్, నరసింహ నాయక్ లింగా నాయక్, చందర్ నాయక్, సతీష్ నాయక్, రవి నాయక్, సురేష్ నాయక్, రవీందర్ నాయక్, రెడ్యా నాయక్, రాందాస్ నాయక్, శ్రీనివాస్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు BIG అలర్ట్.. ఆ లిస్టు ఫైనల్ లిస్ట్ కాదని ప్రకటన

బీఆర్ఎస్ అధ్యయన కమిటీపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు గుప్పించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. కావాలనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. చివరి లబ్ధిదారుడి వరకు రేషన్ కార్డులు ఇస్తాం.. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోసారి భరోసా ఇచ్చారు. పదేళ్ల బీఆర్ఎస్ కేవలం 40 వేల రేషన్ కార్డులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు. కానీ తాము లక్షల్లో ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ప్రచారంలో ఉన్న లిస్టు ఫైనల్ లిస్ట్ కాదని.. కేవలం వెరిఫికేషన్ మాత్రమే స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతం ఉంటుందని.. ఐదేళ్ల పాటు దరఖాస్తులను పరిశీలించి ఇస్తామని తెలిపారు. కృష్ణా జలాలపై కూడా అబద్ధాలు చెబుతున్నారని అసహనం వ్యక్తం చేశారు.

## ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్.. 20 మందికి పైగా మావోయిస్టులు మృతి



హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దులో ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్ లోనే మావోయిస్టు మరో అగ్ర నేత కూడా మృతిచెందినట్లు తాజాగా తెలిసింది. ఇప్పటి వరకు 17 మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌కు తరలించారు. మిగతా మృతదేహాల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.



## ఏపీ హైకోర్టులో పెరిగిన న్యాయమూర్తుల సంఖ్య

- మరో ఇద్దరు న్యాయమూర్తులను నియమిస్తూ రాష్ట్రపతి ఆమోదం

**ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తాజాగా మరో ఇద్దరు న్యాయమూర్తులను నియమించడంతో ఆ సంఖ్య 28 నుంచి 30కు చేరుకుంది. రాష్ట్ర హైకోర్టు అదనపు న్యాయమూర్తులుగా అవధానం హరిహరనాథ శర్మ డాక్టర్ యడవల్లి లక్ష్మణరావును నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆమోదముద్ర వేశారు. ఈ ఇద్దరు శుక్రవారం అదనపు న్యాయమూర్తులుగా ప్రమాణం చేసే అవకాశముంది.

## ఇంటర్ విద్యార్థి సూసైడ్


- నారాయణ కాలేజీ మూడో అంతస్తు నుంచి దూకిన విద్యార్థి
- అనంతపురం జిల్లాలోని నారాయణ కాలేజీలో ఘటన
- కళాశాల తరగతులు జరుగుతుండగానే దూకిన ఘటన

**ఏపీ బ్యూరో :** ఏపీలోని అనంతపురం జిల్లాలో ఓ ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య కలకలం రేపుతుంది. చరణ్ అనే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి నారాయణ కళాశాలలో చదువుతున్నాడు. గురువారం కళాశాలలో తరగతులు నడుస్తుండగా, అందరూ చూస్తుండగానే బయటకు వచ్చి మూడవ అంతస్తు రేలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో చనిపోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళనను నిర్వహించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కళాశాల ఎదుట బందోబస్తును ఏర్పాటు చేశారు

## పెళ్లింట్లో భారీ చోరీ

- అనంతపురం జిల్లాలో రూ. 3.50 కోట్ల బంగారం, వజ్రాలు మాయం
- పెళ్లి కార్డులు పంచేందుకు వేరే ఊరికి వెళ్లిన సమయంలో దొంగతనం

**ఏపీ బ్యూరో :** ఏపీలోని అనంతపురం జిల్లాలో కూతురు పెళ్లి కోసం దాచిన నగదుతో పాటు రూ. 3.50 కోట్ల విలువ చేసే బంగారం, వజ్రాలను దొంగలు దోచుకెళ్లారు. అనంతపురం నగర శివారులో జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకట శివారెడ్డి అనే వ్యక్తి నగర శివారులోని బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి సమీపంలోని విల్లాస్‌లో ఉంటున్నాడు. వచ్చే నెల ఫిబ్రవరిలో కుమార్తె పెళ్లి ఉండడంతో బీరువాలోని రూ.20లక్షల నగదుతో పాటు, రూ.3.50కోట్ల విలువైన వజ్రాలు, బంగారు ఆభరణాలు లాకర్‌లో ఉంచాడు. పెళ్లి కార్డులు బంధువులకు ఇవ్వడానికి వేరే ప్రాంతానికి వెళ్లగా అదును చూసిన దొంగలు ఇంట్లో చొరబడి లాకర్‌ను పగులగొట్టారు. లాకర్‌లో ఉన్న నగదును, బంగారాన్ని, వజ్రాలను దోచుకెళ్లారు.



# మహా కుంభమేళాలో పది కోట్ల మంది పుణ్య స్నానాలు

- కళకళలాడుతున్న ప్రయాగ్ రాజ్
- విదేశాల నుంచి తరలివస్తున్న భక్తులు
- 10 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన

**నేషనల్ బ్యూరో :** మహా కుంభమేళాతో ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద ఇప్పటికే 10 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగిన పుణ్యస్నానాలపై ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. రోజురోజుకు భక్తుల సంఖ్య పెరుగుతోందని తెలిపింది. ఇప్పటివరకు త్రివేణి సంగమంలో 10 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని వెల్లడించింది. గురువారం మధ్యాహ్నం వరకు 30 లక్షల మంది పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపింది. మకర సంక్రాంతి రోజు దాదాపు 3.5 కోట్ల మంది సంగమంలో స్నానాలు ఆచరించారు. 1.7 కోట్ల మంది పౌష్ పూర్ణిమ వేడుకలో పాల్గొన్నారు. దీంతో పండుగల వేళలో స్నానాల ప్రదేశంలో భక్తుల సంఖ్యపై పరిమితులు విధించింది. మిగిలిన రోజుల్లో ఎలాంటి ఆంక్షలు అమలులో ఉండవు. అయితే.. ఈ సారి కుంభమేళాకు 45 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు 10 కోట్ల మందికి పైగా భక్తులు వచ్చినట్లు తెలుస్తోంది.



# 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేయాలి

- ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
- డయాఫ్రమ్ వాల్ పనుల పరిశీలన

**ఏపీ బ్యూరో :** 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అదే లక్ష్యంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోలవరం ప్రాజెక్టులో ప్రధానమైన డయాఫ్రమ్ వాల్ పనులను ఆయన పరిశీలించారు. యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బెంటోనైట్ మిశ్రమం ప్లాంటుతో పాటు సమీపంలోని ప్రయోగశాలను సందర్శించి ప్యానెల్ తవ్వకాల్లో వస్తున్న మెటీరియల్‌ను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇటీవల నిర్వాసితుల ఖాతాలకు రూ.వెయ్యి కోట్లు జమచేశామన్నారు. ఫిబ్రవరి 1 నుంచి 2వ కట్టరు పని ప్రారంభిస్తుందని..మూడో కట్టరు ఏప్రిల్ నాటికి అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మూడు కట్టర్ల ద్వారా త్వరితగతిన డయాఫ్రమ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.

## మావోయిస్టు అగ్రనేత చంద్రహాస్ మృతి

- ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్ లో చనిపోయినట్లు పోలీసుల వెల్లడి



తెలంగాణ బ్యూరో: ఛత్తీస్‌గఢ్‌లో ఈ మధ్య కాలంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత చంద్రహాస్ మృతి చెందినట్లు పోలీసులు ధ్రువీకరించారు. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ చలపతితో పాటు కీలక నాయకులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్ లోనే మావోయిస్టు మరో అగ్ర నేత కూడా మృతిచెందినట్లు తాజాగా తెలిసింది. తెలంగాణకు చెందిన చంద్రహాస్ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మంగళవారం నాటి ఎన్‌కౌంటర్‌లో హైదరాబాద్‌లోని జవహర్‌నగర్ పరిధి యాప్రాల్ వాసి ప్రమోద్ అలియాస్ చంద్రహాస్ మరణించినట్లు పోలీసులు నిర్ధారించారు. ఒడిశాతో పాటు ఈస్ట్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా ఉన్న అతడి తలపై రూ.20లక్షల రివార్డ్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 20 మందికి పైగా మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు వెల్లడించారు. వీరిలో 17 మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం నిమిత్తం ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పుర్‌కు తరలించారు. మిగతా మృతదేహాల కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.



## రాజమండ్రిలో ప్రైవేట్ బస్సు బోల్తా

- యువతి మృతి
- అయిదుగురికి గాయాలు
- 20 మందితో హైదరాబాద్ వెళుతున్న ట్రావెల్ బస్సు

**ఏపీ బ్యూరో :** రాజమండ్రిలో ఓ ప్రైవేటు బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఓ యువతి అక్కడికక్కడే మరణించగా, మరో 20 మంది గాయపడ్డారు. కావేరీ ట్రావెల్స్‌కు చెందిన బస్సు 40 మంది ప్రయాణికులతో విశాఖపట్నం నుంచి హైదరాబాద్‌కు బయల్దేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మొత్తం 20 మంది గాయపడ్డారని, వారిలో 15 మందికి స్వల్పంగా గాయాలవడంతో ప్రథమ చికిత్స తర్వాత తమ స్వస్థలాలకు వెళ్లారని చెప్పారు. మిగిలిన ఐదుగురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. వారిలో సీహెచ్ కోటేశ్వర రావు, ధనలక్ష్మి, రేణుకలను కాకినాడ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారని, తేజస్విని, దీక్షతలను కిమ్స్ హాస్పిటల్‌కు తరలించామన్నారు. మృతిచెందిన యువతి హైదరాబాద్‌లో పరీక్ష రాయడానికి వెళ్తున్నదని చెప్పారు. డ్రైవరల్ అలసత్వమే ప్రమాదానికి కారణమని వెల్లడించారు. ప్రమాదం తర్వాత డ్రైవర్, క్లీనర్ పరారయ్యారని పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు

# రేవంత్ నోటి దూల.. కేటీఆర్ రివర్స్ అటాక్





విదేశాలకు వెళ్లినప్పుడు అత్యంత బాధ్యతాయుతంగా మాట్లాడడం మరిచిపోయారంటూ విమర్శిస్తున్నారు. దేశ, రాష్ట్ర ప్రతిష్ఠను అంతర్జాతీయంగా ఇనుమడింపజేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి దావోస్‌లో మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రతిష్ఠను దిగజార్చాయంటూ మండిపడుతున్నారు. దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తాను పొలిటీషియన్‌ను కాబట్టి పాలసీ మేకర్‌లాగా ఉంటానని, కేటీఆర్ ఐటీ ఉద్యోగం చేశారు కాబట్టి ఆయన ఆలోచనలు ఓ ఉద్యోగి లాగానే ఉంటాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో రేవంత్ రెడ్డిపై ఐటీ ఉద్యోగులు, ప్రముఖులు మండిపడుతున్నారు. దీంతో సీఎం దావోస్ పర్యటన ఓ వైపు సంతోషాన్నిఇస్తే, మరో వైపు విమర్శలు వస్తున్నాయి.

**రేవంత్ పరువు రేవంతే తీసుకున్నారు**

తెలంగాణలో పని చేస్తున్న ఐటీ ఉద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి కించపరిచారని, రాష్ట్ర సంపదలో కీలక పాత్ర పోషిస్తున్న సుమారు 11 లక్షల ఐటీ ఉద్యోగుల మనోభావాలను కించపరిచారంటూ ప్రతిపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి దావోస్‌లో చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, ఐటీ ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు శ్రవణ్ తోపాటు పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రపంచ వేదికపైన కేటీఆర్ పేరు ఎత్తాల్సిన పనిలేదని, దీంతో కేటీఆర్ మైలేజ్ మరింతగా పెరిగిందని, రాజకీయంగా సీఎం రేవంత్ మైలేజ్ పడిపోయిందన్నారు. కేటీఆర్ మీద అక్కసు ఉంటే వేరే రకంగా తీర్చుకోవచ్చు.. ఐటీ ఉద్యోగులు ఏం తప్పు చేశారు అని నిలదీశారు. శ్రమ గురించి రేవంత్ రెడ్డికి తెలియదు..కానీ, అందరి శ్రమతోనే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారన్నారు. ఐటీ ఉద్యోగుల శ్రమను రేవంత్ రెడ్డి అవమానించారన్నారు. 'ఐటీ ఉద్యోగులను వర్కర్స్ అని రేవంత్ రెడ్డి అంటున్నారు.. మార్టిన్ లూథర్ కింగ్, మహాత్మ గాంధీ అన్ని రకాల శ్రమలకు గుర్తింపునిస్తూ గొప్ప మాటలు చెప్పారు.. వారు చెప్పిన వ్యాఖ్యలను రేవంత్ రెడ్డి ఓ సారి చదువుకోవాలి' అని సూచించారు. 'కేటీఆర్ డాటా ఎంట్రీ ఆపరేటర్‌గా పనిచేయలేదు. ఓ సంస్థ అమెరికా మార్కెటింగ్ విభాగానికి అధిపతిగా పని చేశారు. కేటీఆర్‌ను చులకనగా మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి ఎక్కడ్నుంచి వచ్చారు? పెయింటర్‌గా ఉన్న రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు' అని గుర్తుచేశారు. 'నాడు కేటీఆర్ ఐటీ మంత్రిగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన కారణంగానే నేడు రూ.లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. దావోస్ వేదికగా కూడా సీఎం రేవంత్ రెడ్డి తన పరువును తానే తీసుకుంటున్నారు' అంటూ ఎద్దేవా చేశారు.

**యాక్సిడెంటల్ నాయకులు సరితూగరు**

సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందించారు. 'నన్ను ఒక ఐటీ ఉద్యోగి అంటూ తక్కువ చేసి మాట్లాడొచ్చని అనుకునేవాళ్ళకి ఒకటే చెప్పదలుచుకున్నాను. ఐటీ పరిశ్రమలలో ఉండాలంటే నిజమైన ప్రతిభ, విద్య, అంకితభావం అనేవి చాలా అవసరం. కానీ సంచుల కొద్ది డబ్బులతో ఎమ్మెల్యేలను కొనడానికి, ఢిల్లీ బాసులకి డబ్బులు పంపడానికి ఇవేమీ అవసరంలేదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐటీ ఉద్యోగులు ఎంతో కష్టపడి వారి జీవనోపాధిని పొందుతున్నారు. ఐటీ, ఐటీ అనుబంధ సంస్థల్లో ఉన్న నా అక్కాచెల్లెళ్ళకు, అన్నాదమ్ముళ్ళకు సలాం.. మీ మేధస్సు, అవిశ్రాంత శ్రమే ఆధునిక సాంకేతిక ప్రపంచానికి వెన్నుముక. మీరు లేకుంటే ప్రగతి రథ చక్రాలు ఆగిపోతాయి. మీ విద్యార్హతలకు, మీ నిబద్ధతకు కొందరు యాక్సిడెంటల్ రాజకీయ నాయకులు సరితూగరు. అలాంటి వాళ్ళ ప్రవేశపట్టే అనాలోచిత విధానాలకు మనం భారీ మూల్యం చెల్లించుకుంటున్నాం. నా విద్యార్హతలు, నా ఉద్యోగ అనుభవం, ఐటీలో నా నేపథ్యం, ముఖ్యంగా ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు నాకు ఎప్పటికీ గర్వకారణం' అని అన్నారు.

## సైఫ్ అలీ ఖాన్ ను నిజంగానే పొడిచారా

- మహారాష్ట్ర మంత్రి నితీష్ సంచలన వ్యాఖ్యలు
- హిందూ ఆర్టిస్టుల గురించి ఎప్పుడైనా ఎన్సిపి నేతలు పట్టించుకున్నారా



**నేషనల్ బ్యూరో:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ కత్తిపోటుకు గురైన విషయం తెలిసిందే. బాంద్రాలోని అతని ఇంట్లో ఓ బంగ్లాదేశీ వ్యక్తి పొడిచాడు. లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందిన సైఫ్.. ఆరు రోజుల తర్వాత డిశ్చార్జ్ అయ్యాడు. అయితే ఆస్పత్రి నుంచి సైఫ్ బయటకు వెస్తున్న సమయంలో.. అతను కనిపించిన తీరుపై మహారాష్ట్ర మంత్రి నితేశ్ రాణే అనుమానాలు వ్యక్తం చేశారు. సైఫ్‌కు ఆరు చోట్ల కత్తి పోట్లు దిగాయి. వెన్నుపూసలో ఏకంగా కత్తిముక్కే విరిగింది. దాన్ని ఆస్పత్రి డాక్టర్లు చికిత్స చేసి తీశారు.

సైఫ్‌పై విమర్శలు చేసిన మంత్రి రాణే.. ఆస్పత్రి నుంచి నాట్యం చేస్తూ నడుచుకుంటూ వచ్చినట్లు ఆరోపించాడు. ఇంతకీ అతన్ని పొడిచారా లేదా అన్న అనుమానం వస్తోందన్నారు. సైఫ్ నటిస్తున్నాడేమో అని కూడా మంత్రి పేర్కొన్నారు. బంగ్లాదేశీలు ముంబైలో ఏం చేశారో చూశారా, వాళ్లు సైఫ్ ఇంట్లోకి వెళ్లారని, ఒకప్పుడు వాళ్లు రోడ్డుమీద క్రాసింగ్స్ వద్ద నిలబడేవారని, ఇప్పుడు వాళ్లు ఇండ్లల్లోకి ఎంటర్ అవుతున్నారని విమర్శించారు. బహుశా సైఫ్ అలీ ఖాన్‌ను తీసుకువెళ్లేందుకు వచ్చి ఉంటారని రాణే పేర్కొన్నారు. చెత్తను ఏరివేయడం మంచిదే అన్నారు. ఆస్పత్రి నుంచి అతను వచ్చిన స్టయిల్ చూస్తే, అతన్ని పొడిచారా లేదా అన్న డౌట్ వస్తోందన్నారు.

ఎన్సీపీ నేతలు జితేంద్ర అవద్, సుప్రీయా సూలే వైఖరిని కూడా మంత్రి నితీశ్ రాణే ఖండించారు. కేవలం ఖాన్‌లకు ఏదైనా జరిగితేనే, వాళ్లు స్పందిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ వాళ్ల గురించి మాట్లాడుతారని, సుశాంత్ రాత్‌పుత్ లాంటి హిందూ నటులను వేధిస్తే ఒక్కరు కూడా ముందుకు వచ్చి మాట్లాడరన్నారు. అవద్, సూలే లాంటి వాళ్లు దానిపై మాట్లాడలేదన్నారు. ఓ హిందువు ఆర్టిస్టు గురించి ఎన్సీపీ నేతలు ఆందోళన చెందడం ఎప్పుడైనా చూశారా అని అడిగారు.



## ఫిబ్రవరి 6న ఏపీ క్యాబినెట్ మీటింగ్

- సర్క్యులర్ జారీ చేసిన సీఎస్ కార్యాలయం

**ఏపీ బ్యూరో :** ఫిబ్రవరి 6వ తేదీన ఏపీ కేబినెట్ మీటింగ్ జరగనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 6న ఉదయం 11 గంటలకు మంత్రివర్గ సమావేశం జరగనుందని సీఎస్ కార్యాలయం సర్క్యులర్ జారీ చేసింది. కేబినెట్ ఆమోదం కోసం ప్రతిపాదిత అంశాలను ఫిబ్రవరి 4వ తేదీన సాయంత్రంలోగా పంపాలని వివిధ ప్రభుత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ లేనట్లే

- ఇప్పటికే ప్రత్యేక ప్యాకేజీ 11 వేల కోట్లు ప్రకటించిన కేంద్రం
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఇచ్చిన హామీని నెరవేర్చాం
- కేంద్ర ఉక్కు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ వెల్లడి



**ఏపీ బ్యూరో :** విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర ఉక్కు, గనులశాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మరోసారి కేంద్రం వైఖరిని వెల్లడించారు. గురువారం నరసాపురంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశాఖ హక్కు ఆంధ్రుల హక్కును స్థానిక ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్నారని స్పష్టం చేశారు. ఇటీవల కేంద్ర కేబినెట్ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షించేందుకు రూ. 11,440 కోట్లను ప్యాకేజీ కింద ప్రకటించిందని తెలిపారు. ప్లాంట్‌ను కాపాడేందుకు ప్యాకేజీ ఇచ్చిన తరువాత ఇక ప్రైవేటీకరణ అంశం లేనట్టేనని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు నుంచే కూటమి పార్టీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్‌ను అన్ని విధాల కాపాడుకుంటామని ఇచ్చిన హామీని నెరవేరుస్తున్నామని అన్నారు.

సీఎం చంద్రబాబు తాను, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, కూటమి నాయకులు ఈ విషయంలో ఏకాభిప్రాయంతోనే ఉన్నామని వివరించారు. కేంద్ర మంత్రి కుమారస్వామి ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగబోదని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్లాంట్‌ను తిరిగి గాడిలో పెట్టేందుకు ప్యాకేజీని అందజేశారని కొనియాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర నష్టాల్లో ఉన్నప్పటికీ కేంద్రం తొలివిడతగా రూ.1,600 కోట్లను విడుదల చేయగా, ప్రత్యేక ప్యాకేజీ కింద రూ. 11,440 కోట్లను కేటాయిస్తుందని అన్నారు. ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించి కేంద్రం ఆర్థిక సాయం అందించిందని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని, ప్రజల మనోభావాలను గౌరవించి ప్రైవేటీకరణ వెనక్కి తీసుకుని, పునరుద్ధరణకు ప్రయత్నాలు చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రకటించారు.

# చలిలో బయట తిరగొద్దు

## వెచ్చని దుస్తులు ధరించాలి
## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి
## ఫ్యాన్ల వాడకం తగ్గించాలి
## -వైద్య నిపుణుల సలహాలు

రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. దీనికి తోడు పొగమంచు కురుస్తున్నది. సాయంత్రం నుంచి మొదలుకొని మరునాడు ఉదయం 8 గంటల వరకు చలివీస్తుండడంతో ప్రజలు వణికిపోతున్నారు. అయితే, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం చాలామంది వాకింగ్, జాగింగ్ చేస్తుంటారు. కానీ, చలికాలంలో ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే జబ్బుల బారినపడే అవకాశం లేకపోలేదంటున్నారు. రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు జబ్బులు వారిని పడే అవకాశం చాలా ఎక్కువగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు మస్ట్ గా పౌష్టికాహారం తీసుకోవాలని బెటర్ అంటున్నారు.

**వృద్ధులు, చిన్నారులు జాగ్రత్త...**

చలికాలం ఆహ్లాదంగా ఉంటుంది. కానీ, అదేవిధంగా చలిమాటున జబ్బులు పొంచి ఉంటాయని చెబుతున్నారు. ఉదయాన్నే లేచి వాకింగ్, జాగింగ్ ఎక్కువగా చేస్తుంటారు. ఆ సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని వారు సూచిస్తున్నారు. లేకపోతే ఈ చలి కారణంగా శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. చలికాలం వరకు వృద్ధులు, చిన్నారులు బయట తిరగకపోవడం శ్రేయస్కారమని, తప్పనిసరైతే వెచ్చదనాన్ని అందించే దస్తులు.. తలకు మఫ్లర్, మంకీ టోపీలు, ముఖానికి మాస్కులు ధరించి బయటకు రావడం మంచిదంటున్నారు.

**పరిసరాలు శుభ్రంగా...**

అదేవిధంగా చలికాలంలో దోమలు వ్యాప్తిచెందుతాయని, ఈ నేపథ్యంలో టైఫాయిడ్, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపు, విషజ్వరాలు వంటి వ్యాధుల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలు శుభ్రతగా ఉండేలా చూసుకోవాలని చెబుతున్నారు. ఈ చలిగాలి ద్వారా స్వైన్‌ఫ్లూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు సోకే అవకాశాలు ఉంటాయని తెలుపుతున్నారు. మనిషిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు ఎక్కువగా ఈ జబ్బుల బారినపడే అవకాశం ఉంటుందని, వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో రోగనిరోధక శక్తి వ్యాధులు దరిచేరనియ్యకుండా కాపాడుతుందని వైద్య నిపుణులు తెలుపుతున్నారు.

**ఏసీల వాడకాన్ని తగ్గించాలి...**

చలి ఎక్కువగా ఉన్న కారణంగా ఉదయం, సాయంత్రం సమయంలో ఎక్కువగా బయట ఉండకపోవడం మంచిదంటా. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, అస్తమా రోగులు, చల్లగాలిలో, మంచుపట్టిన సమయంలో బయట తిరగడం మంచిదికాదని సలహా ఇస్తున్నారు. ఎందుకంటే చలికాలంలో బయట తిరగడంతో జలుబు, జ్వరం, ఫ్లూ వంటివి వ్యాధులు సోకితే ఆరోగ్యం పాడవుతుందని పేర్కొంటున్నారు. అదేవిధంగా చలికాలంలో ఏసీలు, ప్యాన్లు, కూలర్లు వాడకాన్ని తగ్గించాలని, చర్మంపై అశ్రద్ధ వహించకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఏదైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం మంచిదని వారు సూచిస్తున్నారు.







# సెల్ ఫోన్ ఎక్కువగా వాడితే ఏమవుతుంది..?

ప్రస్తుత కాలంలో ఏది లేకపోయినా ఉంటరేమో గానీ ఫోన్ లేకుండా ఉండలేమన్న చందంగా పరిస్థితి మారింది. ఎవరి చేతిలో చూసినా మస్ట్ గా కనిపిస్తుంది. నాడు ఫోన్ ఉన్నవారు నూటికి ఒక్కరో ఇద్దరో కనిపించేవారు. కానీ, ఇప్పుడు ఇది రివర్స్ అయిపోయింది. ఫోన్ లేని వారు నూటికి ఒకరో ఇద్దరో ఉంటుండొచ్చు. మరోమాటేమంటే ఫోన్ లేకుండా అర సెకన్ కూడా ఉండలేకపోతున్నారు. అంతలా ఫోన్లను వాడుతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే మొబైల్ ఫోన్స్ జీవితంలో అంతర్భాగంగా మారాయి. అయితే, ఫోన్లను ఇలా అతిగా వాడటం వల్ల ఇబ్బందులు తప్పవని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఎంత తగ్గిస్తే అంత మంచిదని చెబుతున్నారు.

**ఎదురయ్యే సమస్యలు...**

'ఫోన్లను ఎక్కువగా వాడడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. కంటి సమస్యలు ఎదురవుతాయి. మెదడుపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుంది. ఒత్తిడి వంటి సమస్యలు ఎక్కువవుతాయి. మెడ నొప్పి, వెన్నునొప్పి వస్తుంది. సెల్ ఫోన్ స్క్రీన్‌ల నుండి వెలువడే నీలి కాంతి కళ్లపై పడి నిద్రకు అంతరాయం కలిగిస్తుంది. దీంతో నిద్రలేమి సమస్యలు వస్తాయి. వినికిడి సమస్య ఎదురవుతుంది. అంతేకాదు అత్యంత ముఖ్యమైన విషయం ఏమంటే ఫోన్ ను ఎక్కువగా వాడడం ద్వారా స్పెర్మ్ కౌంట్ తగ్గి పిల్లలు పుట్టే అవకాశం కూడా తక్కువగా ఉంటుంది. ఇవేకాదు మరెన్నో సమస్యలు ఎదురవుతాయి' అని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

**తగ్గించడం ఎలా.. ?**

ఫోన్ల వాడకం టెక్నాలజీని అందించి పుచ్చుకోవడంలో భాగమే అయినా జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందులు తప్పవని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. వాటి నుంచి వచ్చే రేడియేషన్ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. కొంతమంది నిద్రిస్తున్న సమయంలో కూడా ఫోన్ ను పక్కనే పెట్టుకుని పడుకుంటారు.. అలా చేయడం వల్ల మంచినిద్రకు దూరమవుతారని, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని చెబుతున్నారు. అయితే, ఫోన్ వాడకాన్ని క్రమంగా తగ్గిస్తూ రావడం మంచిదని, దాని ఫలితం క్రమక్రమంగా మీకే తెలుస్తుందంటూ సలహా ఇస్తున్నారు. ప్రతిదానికి ఫోన్ పైనే ఆధారపడకుండా ఉండేలా చూసుకోవాలని సూచిస్తున్నారు. దీంతో చాలావరకు ఫోన్ కు దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు.

# వింటర్ లో ఎక్కువగా పూసే పువ్వులు..

చలికాలంలో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఎటు చూసినా చెట్లు పచ్చగా కనిపిస్తాయి. ఉదయం సమయంలో ఓ వైపు చలిగాలులు, మరో పొగమంచు.. మబ్బులలో నుంచి కనిపిస్తూ కనిపియ్యనట్టుగా అందంగా కనిపించే సూర్యుడు.. పచ్చని చెట్లు, మొక్కలు.. వాటికి గుబాలింపుగా పూసే పువ్వులు.. ఆ పువ్వులు వెదజల్లే సువాసన. ఇలా చలికాలం మంచి అనుభూతిని ఇస్తుంది. అందుకే వింటర్ సీజన్ ను ఎక్కువగా ఇష్టపడుతుంటారు. మహిళలు అయితే మరింతగా ఇష్టపడుతుంటారు. ఎందుకంటే ఈ సీజన్ లో చాలా ఎక్కువగా పువ్వులు పూస్తాయి. పలు రకాలు పువ్వులు మాత్రం ఈ సీజన్ లోనే పూస్తాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. శీతాకాలంలో చాలా రకాల అందమైన పూలు పూస్తాయి. గులాబీ, చామంతి, మల్లీ, బంతి పువ్వులు, స్వీట్ పీ, కామెల్లియా, అనిమోన్ పువ్వులు ఎక్కువగా పూస్తాయి. అయితే, వాస్తవానికి ఏ శుభకార్యక్రమం అయినా ఎక్కువగా పువ్వులను వాడుతుంటారు. ఆ పువ్వుల్లో గులాబీ, చామంతి, బంతి పువ్వులను విరివిగా వాడుతుంటారు. ఈ పువ్వులు వింటర్ లో చాలా ఎక్కువ మోతాదులో దొరుకుతాయని, ఈ సీజన్ లో వీటి ధర మిగతా రోజుల కన్నా చలికాలంలో కాస్త తక్కువగా ఉంటుందని చెబుతున్నారు. ఎందుకంటే ఇవి ఎక్కువ మొత్తంలో పూస్తుండడం. మిగతా సీజన్ లలో తక్కువగా లభిస్తుంటాయి. ఇవే కాకుండా మరిన్ని రకాల పువ్వులు ఈ సీజన్ లో పుస్తుంటాయి.

**చలిలో గుబాలింపు**

చలికాలంలో పువ్వులు ఎక్కువగా పూస్తుంటాయి. మొక్కలకు వింటర్ సీజన్ అనుకూలమైన వెదర్ ఉంటుంది. ఈ క్రమంలో వింటర్ లో పూల మొక్కలుగా పచ్చగా, వాటిపై పువ్వులు గుబాలించి అందంగా కనిపిస్తాయి. అంతేకాదు.. మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. దీంతో పూల మొక్కలను చుట్టపక్కల వరకు ఆ సువాసనతో కూడి ఉంటుంది. చాలామంది పువ్వుల తోటలను చలికాలంలోనే వేస్తుంటారు.



